The first Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper in H.E.H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

షూక్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

సం॥చందారూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) MONDAY 2.2.1935

ప్రాతపత్రికకు వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ. ౧౮౫౬ శ్రీభావనామసం॥ మాఘ శు॥ ౧ సోమవారము ౨-౫-౪౪ఫ. { సంచిక ౮౩

గోలకొండ కవులసంచిక

హరిదాసు రామయ్యగారు

చ. శ్రీయుత మూర్తి శంభు సరసీరుహ
సంభవ విష్ణురూపకుం
డాయత భక్తరక్షణ పరాయణుఁ
డవ్యయుఁ డచ్యుతుండు భ
ద్రాయత మూర్తి శ్రేను దనరారగ
నెల్లర ప్రోముగాత నా
రాయణగూడ మందిర విహారుఁడు
దత్తగురుండు క్షేమముల్.

చ. అతులిత ధర్మవంతుఁడు గుణా
కవి పండిత యోగిరాజ సం
గతుఁడు మహాన్య భాసురుఁడు కర్మఠ
వాసను సత్య సత్వ సం
భృతుఁడు నిజానుభావయు యహీన
సుఖంబుల నొందు చుండఁగా
సతతము దత్తమూర్తి పెలుచన్
కృప సేయుతఁ క్షేమవృష్టులన్

సీ. ఆ దేశమున ముఖ్యమైన పురంబును
బహుధర్మ నిరతంబు భాగ్యయుతము
సజ్జనాలయము విద్వజ్జనశోభిత
మైన హైదరాబాద యనెడిపురము
నందాంధ్రజన వృద్ధ్యర్థంబుగా దేశ
హితముగా రాజసమ్మతముమీరఁ
గోలకొండాభిఖ్య గోమరోప్పు ద్వివార
పత్రిక దనరారు భవ్యయగుచు

గీ. ఆంధ్రసంస్కృతభాషాచ విద్యాధికుండు
సరస కవిగుణవంతుండు బరమయశుఁడు
సురవరము ప్రతాపరెడ్డినాఁ శోభనొందు
పతినిచే బెంప బడుచును నవవరతము
దత్తకృపచేత చిరవృద్ధిఁ దనరుగాక

సీ. ఏ పత్రిక సూర్యుండు భాసైనజామాంధ్ర
హృద్గతాంధంబున హీనగతిని
ఏ పత్రికరాజుచే నెల్లదేశీయుల
హృత్పుండరీకముల్ వృద్ధినొందె
నేపత్రికవార్తల నెల్లజనంబులు
స్వస్థాన దేశ భాషాజులెరి
యేపత్రికపఠనచే నెల్లవిద్యాంసులు
నానందపూర్ణులై యలరుచుండ్రి

గీ. యట్టిగోల్కొండపత్రిక యనవరతము
దత్తగురుమూర్తి సత్కృప దనరుచుండ
సుస్థిరంబుగ రాజుల్ శోణియందు
సంచరించుత భాసూర్యచంద్రముగను

చ. కవులిట పూజ్యమంచు నొక
కల్పనగల్గిన యంతమాత్రమే
కవులప్రభావిశేషమును
గన్నవనెల్ల దిగంతసీమలన్
ప్రవిమలరీతి వెల్లడిని
బర్వఁగఁ జేసి గోలకొండయీ
భువిని జయంబునొంద విభుం
డగు దత్తగురుండు ప్రోవగన్.

జుగుప్స

బండి వెంకటరామరెడ్డిగారు

శా. న్యాయంబన్నది యేరుపల్కినను న
న్యాయంబుగా దోఁచి పై
గాయంబట్టుగ బాధఁ గొల్పెడిగదా
కాయంబు; త్వద్దుష్కృతా

భ్యాయంబెల్ల చెరుంగ బల్కెదను నీ
కావంతయున్ జ్ఞక్తి న
య్యా! యేమంచువచింతువా! సుకవితా
యుక్తివ్యక్తి రాజ్యేవకిం

చ. జననమునందితిన్నుగుణ
సంపదలొందిన రెడ్డివంశమం
దున కవియై యశంబుఁగన
నోహితి శాంతముదానసారకర్ణ
జనువునవిల్చె; దుర్మతిని
న్యాయముదప్పి నరేంద్రశ...
బనిచితి; వేమినేతుపిక;
ప్రల్లదమింతుకు, మాలదైవమా.

చ. కవినయినై గనిగ్యముగు నైతిల
జెప్పి యశంబు బెంచనే
భవమున నెరికేమిడిన
భాగ్యముగద్దనొ తోచె నీవునన్
నవగుణపూరితుండవయి
యక్కటికంబొకయింతలేకయే
భువినిదరిద్రమూర్తినిగ
బుట్టగ జేసితి మాలదయ్యమా.

చ. అవయవ భాగ్యమందదగు
నట్టిది హాపముగద్దపాండిలీ
భవమగు కావ్యరత్నములు
బక్కటికాంత దిగంతరంతరా
ద్యవసదనంతలోకనిచ
యంబున గీరితి గాంచినాడనీ
యవగుణబుద్ధినేమియగు
నారయమించుక మాత్ర
దైవమా.

చ. అనువగు సౌధమందెదకు
హాయినిగూర్చెడితూగు
టూయెలం
గనదగు సాలభంజికల
కాండముకప్పురవీడియమ్ములం
గనదవవాక్సుధారసము
క్రమయశస్కరమైన సాహితీ
ధనము ధనమ్ముగల్గినయ
దార్థ్యజన్మమువానిదెన్నగ?

అనుతాప ప్రార్థన

భవానీసింగ్ ఠాకూర్ — ఖమ్మంమెట్టు

కం. కటకట కలినాటకనం
కటములలో జిక్కియుండ • గారించెదవ
క్కటనోరుచుట్టునారో
కటిపోటును దగినట్టు • గా శ్రీకృష్ణా!

కం. తలమానికంబుగోల్పడు
చిలువగతిన్ నీరునిడచు • చేవవిధమునన్
విలపించుచుంటినేనీ
కలియుగముననిన్ను విడచి • గావుముకృష్ణా

కం. దారాపుత్రకులనియెడి
దారుణశృంఖలలుకాళ్ల • దగులుటచేసి
దారినినడువన్ జాలక
భోరునదుఃఖింపుచుంటి • ప్రోవుముకృష్ణా

కం. నాగస్వరంబు బొడగ
నాగేంద్రుడుసచ్చిచిక్కి • నంబడురీతిన్
భోగాసక్తిని మోహపు
దీగెలచిక్కమునజిక్కి • తిని శ్రీకృష్ణా.

కం. కొంపయనిభ్రమసినాడను
కంపకపాదినిలోన • గలగుణములనా
దుంపన్ద్రెంపుచునుండెను
దెంపునహింసిచెసివిధంబు • దెల్పుముకృష్ణా

కం. మెడకున్ బెట్టినపలుపె
ప్పుడుతొలగునో యేతకోపుకు • బోదున్నా
(యనినో
వడలినటువదించెదనె
ప్పుడు మోహపురజ్జుతొలగి • పోవుకృష్ణా

క. తొక్కలు రెండాడిధరన్
బొక్కు చువడియున్న పక్క • బోలెభవాబ్ధిన్
జిక్కితిశక్తివిహీనుడ
నక్కటకరమును జూపి ప్రోవ • రా శ్రీకృష్ణా!

కం. తిరుగలిలోనంజుకువి
త్తరిమాంగానలిగిపోవు • నట్టులునేడు
న్మరకష్టంబులలోజె
చ్చెరనరుమగుచుంటి ప్రోవు • శ్రీమమె కృ

కం. అనలమునడుమన్ జిక్కిన
వనచరమంబుదము వేడ • వర్షించినటుల్
నినువినుతించితిదుర్భం
ధనమునుదొలగించి ప్రోవు • తండ్రీకృష్ణా.

కం. మృగయునిచావధ్వనివిని
బెగడొందుమయూరమట్లు • భీతిలుచుంటిన్
జగతి యమశాసనమువిని
భగవంతానీవెభార • వహుడవుకృష్ణా

మాతృభారతి

(శ్రీమతి వడ్లకొండ ఇందిరాదేవి)

బాలికలవున్నతపాఠశాల, హైదరాబాదు

గీ. చిట్టితల్లిభారతినీవు ౯ చిన్నతనము
నందెసర్వకళావృద్ధి ౯ నలరుచుండ
ఆంధ్రభాషామతల్లికి ౯ వనుగుబిడ్డ
వౌలసప్రియమారముద్దిడ ౯ కుండగలదె.

గీ. ఎట్టిపుణ్యపుప్రొద్దున ౯ బుట్టినావొ
ఎల్లరాతురమున ౯ "నాకిమ్మటంచు"
నడుగనిత్తునె? యియ్యని ౯ య్యనునిజముగ
నలుగుదనివేటిభయమున ౯ నన్నలముకొనగ

గీ. నిండనున్నదినీకారు ౯ నెలలుతల్లి
కావపుట్టినవండుగు ౯ కావ్యలియ్య
చేతకానేనిలేదువో ౯ చెలువలార
ప్రేమజూపింపనిదెతగున ౯ వేళనుండి.

గీ. పిన్న పెద్దలమున్నన ౯ ప్రియముతోడ
నెగడుచుంటివిభారతీ ౯ నీదుభావి
జీవితముగూర్చిముదిమాహ ౯ సేయ నేరి
తరము! నీవిట్టెకీర్తితో ౯ దనరుచుండు.

గీ. లోకమందీవు ప్రఖ్యాతిక్షేత్రముల వెలుంగి
భారతీంజనువనివాని ౯ "బయటదేల?"
యనుతలంపులుగల్గున ౯ ట్లలరినీవు
వృథ్విపై వేయియేండ్లును ౯ ర్ధిల్లుమమ్మ.

జాబులు

శికింద్రాబాద్ కంటోన్‌మెంటుబోర్డు యెన్నికలు

ఓటరు మహాశయులకొక విజ్ఞప్తి

శికింద్రాబాద్ కంటోన్‌మెంటుబోర్డు యెన్నికలు యిది ౧ యేప్రిల్ ౧౯౨౫ సంవత్సరము తారీఖున జరుగునని, బులెటిన్, పత్రికలో తెలుపబడినది. ఓటర్లజాబితా కూడా తయారు కాబడుచున్నట్లును కూడా తెలుపబడినది. ఓట్లనివ్వ హక్కుగలవారలందరు కోరదగినది పొరపాటులులేక తప్పులేని మ్మరు. అటువంటివారు తమహక్కులు పోనివ్వనివారును దానికిచేయునదేమనగా, వారు [illegible] ఒక దరఖాస్తు పెట్టుకొనవలెను. హిందువులకు ఓసగబడు స్థానములు ౩ మహమ్మదీయులకు ౨ పార్సీలకు ఆంగ్లో యిండియనులకు ౧ స్థానమొసగను. ప్రజాభిమానము మరి యుప్రజల [illegible] గలవార్ని మనము యెన్నుకొనుటకు [illegible] సంపవలెను.

మనదగరవాసులు పన్నులిచ్చువారు మెచ్చుకున్న కారణమున [illegible] మనము యెన్నుకొనబడు మెంబ రుమనకు తోడ్పడువిషయములేవనగా:—

౧. యింటిపన్నుల విస్తారముగా హెచ్చింపబడుచు ప్రయత్నములు సాగుట

౨. క్రొత్తగానిచ్చిపన్నును సర్కారువారు హెచ్చించినారు. దీనినిగురించి తిరుగ [illegible] కొంతవరకు తగ్గించుటకు.

౩. నీటిపన్ను ప్రతియింటికి ప్రత్యేకముగా నీటి పన్ను వేయుచుండగా, కొన్ని టాటక్ కనెక్షను, అయి టికిపర్ నీటిపన్ను [illegible] కూడా వేయుచు న్నారు. ఇండ్లయందు నీటికొరత [illegible] యందు నివసించువారు సర్కారు [illegible] రు. కనుక వారు పబ్లిక్ [illegible] యిచ్చివేయవలెను యిట్లను ఇదిఒక అనవసరమైనభారము. ఇదిపూర్తిగా [illegible] పీలుకొకపోయిన పక్షమున తగ్గించు ప్రయత్నములు సాగుట.

౪. ప్లేగుజాడ్యమువలన ప్రజలు చెప్పనలవికాని కష్టము అపాలగుచున్నారు. అటువంటి సమయములో పన్నులు కొంత మాఫీ, చేసినయెడల చాలమేలుఒసగబడును. ఈవిషయమును కూడా విచారించవలెను.

కంటోన్‌మెంట్ బోర్డులో మనతరఫుననున్నవారు సర్కారువారి [illegible] వెల్లడించవలెను. అటు వంటి [illegible] మెంబర్లుగ యున్నది. వారికి [illegible] సర్కారువారంగీకరించక పోయిను. అయినప్పటికిని, తమకర్తవ్యముగా చేయువలె [illegible] చేయవలెను.

మనలో ఓట్లనిచ్చు యధికారముగలవారు తమలో తా ము యాలోచించుకొని, కుల, మత భేదములను పరికించ సరి యైనవారికే ఓటునిచ్చి, మెంబర్లుగా యెన్నుకొనవలెను. ఇంత మాత్రము మనఓటరుచేసిన, మనయొక్క నగరవాసులకు యెం తయో మేలు చేసిన వారగుదురు.

శికింద్రాబాదు
౩౦ జనవరి ౧౯౨౫ } ఇట్లు ఎం. ఎస్. రావ్

సందేహ నివారణము

[దీనిని ఈక్రింది సంతకముగలవారు కరపత్రముల లోఅచ్చొత్తించియుండిరి. అందొకటి మాకుప్రక టనార్థమై వచ్చినది.]

విశ్వబ్రాహ్మణ సోదర మహాశయులారా!

ఇటీవల రంగశాయిపేటలో జరిగిన బాలికా వివాహ విషయమునగూర్చి శాస్త్రీయవివరములదెలిపికొనకయేకొందరమాయకులచేత [illegible] ప్రచారము చేయుచు [illegible] ఘనులలో నొకవిధమైన యల్లకల్లోలముగజేయుచున్నటుల [illegible] చున్నది. ఒకవేళ పునర్వివాహములు శాస్త్రీయములని తెలియ గలిగినచో [illegible] విశ్వసించవచ్చును. లేనిచో [illegible] పగుచుండినవారలతోడను [illegible] మాటలతోడను ప్రయోజనమేమి! ఇదే మొదలుకాదు, ఇంతవరకు మన నిజాం రాష్ట్రమున విశ్వబ్రాహ్మణులలో బాలి కావితంతు వివాహములు సూర్యాపేట, వంగర, బొల్లారం, వేంకటేశ్వరులపల్లె మొదలగు గ్రామములలో ఏడు, యెని మిది వివాహములు జరిగియేయున్నవి. ఈసంస్కరణ విషయ మై [illegible] కంటె వీరయాచార్యులగారు పదిసం వత్సరములనుండి ప్రత్యేక కృషిసల్పుచు తమయాజమాన్యము క్రింద నొక్కొక్క బాలవితంతు వివాహములు జరుపుచుండిరి. మరియు నప్పటప్పట యితరసంఘములలో నీ సంస్కరణములు జరుగుచునేయున్నవి. మనరాష్ట్రమున నేకాక మితరరాష్ట్రము లయందును మనవిశ్వబ్రాహ్మణ [illegible] వితంతు వివాహములు జరిగినవి. ఏలూరు ప్రాంతమునందు గల [illegible] నూరు [illegible] విశ్వబ్రాహ్మణ [illegible] ప్రత్యేకించి వితంతు శరణాలయమును స్థాపించి [illegible] చున్నారు. రాజమహేంద్రవరమున విశ్వబ్రాహ్మణ వితంతు వివాహ సహాయసంఘమునకు యొకరెండుగలరు. [illegible] వాడలో (డిసెంబరు ౨౭) జరిగిన విశ్వబ్రాహ్మణ మహాజన సభలో ౩౦౦ సభ్యులంగీకరించి వితంతువివాహములు [illegible] తెంపబడి అట్టివారికి సహాయము చేయవలయునని తీర్మానించ బడినది. మరియు ఏలూరులో డిసెంబరు [illegible] జరిగిన ఆంధ్రదేశ విశ్వబ్రాహ్మణ మహాజనసభలో ౧౦ వ తీర్మానము వితంతుబాలికల వివాహాదికములకు సం ఘము నుండి ప్రత్యేకించబడవలెనని యేర్పడినది. [illegible] యావిశ్వకర్మ [illegible] విశేష [illegible] బాలి కావితంతు వివాహపట్టములను తీర్మానించుచు ప్రచురించుచు న్నారు. ఇవియునుగాక శాస్త్రసిద్ధాంతము లనేకము లుగలవు. కొన్నిస్థలములను [illegible] వివరించు చున్నాను.

(బోధాయనస్మృతి) శ్లో॥ నిసృష్టాయాం హుతేవాపి యస్యై
భర్తామ్రియేతసా సాచేదక్షత
యోనిస్యాద్గత ప్రత్యాగతాసా
పౌనర్భవేనవిధినా పునస్సం
స్కారమర్హతి.

(మనుస్మృతి) శ్లో॥ పాణిగ్రాహే మృతే బాలా కేవలంమంత్ర
సంస్కృతాసాచే దక్షతయోనిస్యాత్
పునస్సంస్కారమర్హతి.

శ్లో॥ మృతిస్యాబాలవిధవా బలాత్త్యక్తాథవాక్వచిత్
తదాభూయస్తు సంస్కార్యా గృహీత్వా యేనకేనచిత్.

భర్త గతించిన బాలవితంతువులు అనగా [illegible] వాన ముగాని బాలికలను పునర్వివాహ మవశ్యము కర్తవ్యమని పై శ్లోకార్థసారమై యున్నది. వైస్మృతులేకాక యజుర్వేద, తైత్తిరీయారణ్యకము, పారాశరస్మృతి, నారదస్మృతి, మా ర్కండేయస్మృతి, వ్యాఘ్రపాదస్మృతి, [illegible] స్మృతి, జాబాలిస్మృతి, కాత్యాయనస్మృతి, శాతాతపస్మృతి మొద లగు ధర్మశాస్త్రములయందు బాలవితంతు వివాహములు చే యుట పరమధర్మమేయని నిరూపింపబడియున్నది. ఇట్టి వితంతువివాహ శాస్త్రసంగ్రహము గ్రంథముకూడా కొ లదికాలములోనేచే ప్రచురింపబడును. అప్పుడుమీకు సం పూర్ణవివరములు తెలియగలవు. ఇంకనుత్వరలో తెలుసుకొన నెంచువారికి శ్రీ. కందుకూరి వీరేశలింగము పంతులుగారు రచించిన ౩౧ సంపుటములను గ్రంథమునందు పునర్వివాహ ప్రకరణములో శాస్త్రసంగ్రహము విశేషముగా వ్రాయబడి యున్నది. ఆయ్యది గ్రంథాలయము [illegible] లభించును గావున మీరలవి దానిం జూచి మీ మనస్సంశయములనివారించ పజేసుకొందురని తలంచెదను. వారిద్దరు దాశాస్త్ర సంగ్రహ ముకలను వీరైననాయవచ్చి ప్రచురించదగియుండెను తెలుసు కొనవచ్చును. విమనిన ఆధారము లేనిమాటలు నిరాధారము మరని ఇంతగా వివరింపవలసివచ్చును. కొబట్టి సాంఘిక మహా శయులెల్లరును ఎవరిమాటలను లోబడక సత్యాసత్యవిమర్శన తో నెమ్మదిగా శాస్త్రీయవిషయముల గమనించి ప్రస్తుత నాగ రిక ప్రపంచమువంక జిలకించి నేటిదరకాయవంటి పూర్వా చార విశ్వాసముల దొలగించి సహాయముకు గ్రించి ముక్కుప చ్చలారని ముద్దుబిడ్డల సహాకరణముగ నిర్బంధవైధవ్యము పాలుజేయుట యన్యాయమనితలంచి కన్నులదెరచి మీయాభా రముల నాలోచించి తమతమ నాగరికత సంస్కారప్రియ త్వము భూతదయా పరత్వములను వెల్లడిపరచుము సద్ధర్మర క్షణమునకు గమించుదురని విశ్వసించు చున్నాను.

ముఖ్యగమనింపు:—వరంగల్ విశ్వబ్రాహ్మణ ముఖ్య సాంఘికుల కెవరికిని తెలియకుండ ఎవరోపేరులు తెలుపకుండ వరంగల్ విశ్వబ్రాహ్మణ సంఘముపేరుపెట్టి సంఘసం స్కరణ విరోధులెవరో బూటకపు పత్రికలను పంపుచున్న టుల తెలియుచున్నది. సజ్జనసంఘములెట్టి [illegible] తెల్ప కుండునట్లు? గాన అట్టిపత్రికలు వరంగల్ విశ్వబ్రాహ్మణసం ఘమువారివి కావని ఇందుమూలమున తెలుపుకొను చున్నాము.

ఇట్లు
వంగల రామదాసుపంతులు, తోగిట రామబ్రహ్మాచార్యులు
అనుమోజు కోటలింగాచార్యులు వరంగల్

తెలుగువారికి తెలుగులోవిద్య

మ. రా. రా. శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి:

ఆర్యవర్యా,

గతమాసపుసంచికలలో మాతృభాషలోవిద్యను బోధ యుమునుగూర్చి [illegible] వ్యాసములు భాగ్యన గరోదకరములుగాయున్నవి. [illegible] యుం[illegible] జ్ఞానమునుమనలో [illegible] కదా!

[illegible] నయయున్నదన్నారు. ముఖ్యముగా [illegible] తెలుపగలరాంధ్రవిద్యార్థుల [illegible] మనకేమియు పట్టనట్లుండుట [illegible] యును. ఇది నాటివారికి [illegible] ముయొక్కముట్టిన [illegible] గాని [illegible] ఆట్టివి [illegible] యుండె [illegible] కూడ మనతెలుగుభాషయందున్న [illegible] విద్య యంతయు నేర్పించుచున్నారు. [illegible] ఉర్దూ, ఇంగ్లీషు యీరెండు [illegible] ను. మనమూ ఉర్దూ, యింగ్లీషు, [illegible] తెలు గును —— యిట్లు [illegible] ది. ఇదియెంత భారమో [illegible] రంభకు నవస్సులలోకటుండి, [illegible] తమతో [illegible] ఉర్దూ [illegible] పడుచుండుటయే? మ. మ. శ. [illegible] కు అంగీకరింపబడియున్నదిగదా! [illegible] డ్వారా మన [illegible] వారికి తెలియజేసికొనవలయునుగదా? ఇప్పటికి యెం తో యున్న ఆంధ్రగ్రంథాలయములకు లభింప [illegible] అభిమానము [illegible] బ్యము [illegible]!

నూతనముగా ప్రవేశపెట్టదలచు విద్యావిధానము వివి ధవృత్తులకు ఉపయోగించు [illegible] విధానము [illegible] నను యొక్క [illegible] కూడ యెక్కువ పట్టు [illegible] బడువంత [illegible] గ్రామములలో [illegible] సు విషయములను [illegible] విషయము [illegible] బోధింపబడును [illegible] విద్య నే [illegible] నూతన [illegible] లభించుచుండె [illegible] ఆలోచించు [illegible] యెక్కువభాగము నకు తోడ్పడువారికి లాభము [illegible] చేసికొనవలయునన్న మనపని [illegible] భాషలో నెవిద్య ను [illegible] యీవిషయమును [illegible] ప్రభుత్వము వారికి తెలియునట్లు చేయవలెను.

ఇట్లు
ఒక ఆంధ్రుడు.

సర్పములపడగలపై భగవంతుని పాదచిహ్నములు

అయ్యా!

[illegible] సం॥ మార్గశిర బ॥ ౧౦ సోమవారము ప్రకటిత గో లకొండపత్రికలో "సర్పములపడగలపై భగవంతుని పాద చిహ్నములు" అను సంశయమును వెల్లడించిరి. దానిక్రింది ప్రత్యుత్తరమాపక్షమైన మనవి [illegible].

యీసంశయమునాలించిన [illegible] భాగవతాదిపురాణో క్తుల విశ్వసించుటకా! లేక [illegible] యును అసం బంధసంశయ మారోపించుచు [illegible] వితిని.

సంశయోత్తరము

కాళీయునికడ [illegible] క్రిందికొ లింది పాదముద్రలు [illegible] సర్పజాతి [illegible] తమ్ము గరుడునిబారినుండి [illegible] వేచియుండుట

భగవతగారు. కాళీయుని భార్యలు పతిభిక్షగోరిన ఫలమనో రథులైనప్పుడు కాళీయుడైనను, కాళీయుని భార్య లైనను, తమ పుత్ర పౌత్రాదుల విషయమై కోడెనోడకుండిరి. కాళీయునిరక్షించుటకు సమ్మతించిన శ్రీకృష్ణుడు, కాళీయసంతతినిగ్రోలి వెనుదీయదనుటకు అరరక్షణుడనుచు వచియడే సాక్షి. అనగా తనపాదచిహ్నము కాళీయవంశ పరంపరలకుండునట్లు వరమొసంగెననుట. "నిన్ను నిప్పు" అని సంబోధించుచేమాయన, తనమరణమెవ్వనిచే నిశ్చయమనితలంచెనో వాడే ప్రాణదాతగామారిన శ్రీకృష్ణుని. కాళీయుడెంత వేడియుండును, యెంతమ్రుక్కియుండును, యెంత పొగడియుండును! అట్టితరి భగవంతుడగు శ్రీకృష్ణుడు యెదుట నిలచిన కాళీయుని; "నిన్నురక్షించెదగాక, అసంఖ్యములగు నీ సమస్తములను, మీ వారల రక్షించితినను టెటో ప్పను! అట్లని నచ్చుటచే నుండిన వంతనే స్వర్గసుఖ మందిన యట్లు కాకుండునా! మొదలు యెదుటివారు, వారిసంబంధులు, గ్రామస్థులు, కుదపగదా! స్వర్గసుఖమునుండుగుట గ్రంధకారుడట్టి ప్రోత్సాహమునుండెనవ; భాగవతగాధను, ఫణులచరిత్రను హస్తి తాళ కళ్యాణము భాగవతము శ్రీకృష్ణచరిత్రయోగాని, సర్పగాధకాదు. సందర్భానుసారముగా మహాగ్రంధకర్త శ్రీకృష్ణుడు కాళీయునకు వరమొసంగినమాట దర్శనమునకు సర్పస్థితినే వ్రాయనవమాట తెలుపక వేలేదియున్నది. ఇదియట్లుండ కొన్ని దేశములలో మానవసంపర్కము కలిగి కలుగుచున్న రంగుగల సర్పము, నాటి కొవారు గాయుండిన నాగుపాములు పొలినదే పిల్లవుట్టుట. కతికాలకలంపులనుబోలు శిశువు మనుష్యులకు పుట్టి యుండిన యట్లు గ్రంధములలో గలవు. ఇదసత్యమేయైన నట్టి పుంసత్వచే ఆనిందు సర్పములకు సర్పాకార చిహ్నము లేయుండిక పొరపాటుననుండెనుగదా! కాళీయుని భార్యలకీవరము తో సంబంధము లేదనుటొప్పకొనినను; మానవులలో జనించు మొగశిశువునకు మాతవిమాతములుండునప్పను, తల్లికేవిధాన ముండి శిశువునకట్టెద్దీనవని విభ్రాంతపడుచుంటిమా! ఇట్లీ సర్పము లు అండజములుకావున ఆడమొగ సాముల కట్ల పడెగలు, వారియు పాదచిహ్నములేర్పడుచున్నవి. కప్పచేపలు, మొదలగునవి కూడ సర్పములవంటివే ఆడమొగవి తత్చేయ జాలని ఆకృతిగలిగియుండును. అంతమాత్రమునసే నాగుపాముల నేకుల స్త్రీజాతియనినిర్ధారించుట అసంభవము. వివాహ సంపర్కములు సజాతితో తప్ప అన్యజాతితోకానేరవు. మానవున్నిప్రకృతిచాకరమును బోలియున్నంతనే; మానవవానరముల లో సంభోగములుకానేరవుగదా! చీమలలో సైతము యెన్ని యొన్నో రకములుగలవు. యెరకపుచీమకారపుచీమ నెంటనంటుట లేదవలననవముగాంచుచున్న విషయమే! దీనినిబట్టి కాళీయుడు పురుషుడైనను, కాళీయుని భార్యలు తిరిలాతిస్త్రీజాతియనిస్ఫురింపకతప్పదు, అనగా కాళీయుని కన్నభార్యలే నాగుపాములలో స్త్రీపురుషభేదముండెననుట.

త్రాచుపాము నాగుపామనబడినను, ఆడత్రాచుపాము మగత్రాచులు. రెండునుగలవు త్రాచుపామే కేవలము మగదనియు, నాగుపామాడదనియు, మనము తలపోసినచో, నేటి ప్రపంచమందంతట త్రాచుపామైనను, లేక నాగుపామైనను యేదైనను కేసంతానము వ్యాపింపవలసియుండెను గాని యిప్పుడీయుభయ తెగల సర్పములుంటుంబట్టియోనను అయారకముల లో వాడ, మొగలుండునని తప్పక చెప్పగలము.

నాగుపాములలో ఆడపాముకొంచెము తెలుపు, యెఱుపు, నలుపు, గలిగినమిశ్రమగురంగుగానుండును మొగనాగు నలుపువర్ణమునెక్కువగలిగియుండును. ఇవికలసినప్పుడు జూచినవారు! మొగనాగునలుపుగానుండుటచే దానిని త్రాచుపామనిభ్రమించుటకూడగలదు.

తనభార్యమశ్రేష్ఠలగని భర్తదండించునట్లు త్రాచుపాము నాగుబాము, కలసినప్పుడు మొగనాగు గాంచినేని కలయుచున్నవారిరెంటినిగూడచంపును. [ఇదిస్వానుభవము] ఇట్లు ప్రకృతివిరుద్ధము గాకూడినను అవిగ్రుడ్లుపెట్టనేరవు. పాశ్చాత్యులు శునకముల జెందినట్లు మదనోద్రేకనివారణకే యిట్లుతటస్థించును.

శ్రీకృష్ణుడు కాళీయునకువరమిచ్చువేళ, "మత్పదాబ్జము ద్రితలలనుంటజూచి" యనుటలో తనపాదప్రశంస ప్రపంచమునమున్నంతవరకు, సర్పములతలలు భూమిపైయాడునంతవరకు, గరుడుడాకాశమునదిరుగునంతవరకు, కేచిహ్నములుగలిగియుండునవనికూడ మరియొక భావము. సామాన్యమనుష్యుడొసంగినవృత్తులు, భూములు, గ్రామములే, వారివారిసుతసంతతి ననుభవము జెందుచున్నప్పుడు; కేవలము భగవద్దత్త వరము కాళీయునిసంతతికేల జెందకుండును? కావునమన గ్రంథభావము సకాలము గానున్నప్పటికి, మనఅభిప్రాయములే భేదములుగానున్నవనిభావమవి.

ఇట్లు
కే. లక్ష్మీనృసింహం.

జిల్లాల వార్తలు

పందులచే పంటల నాశనమైనా బాధతప్పదు

అలంపల్లి వికారాబాదు రైతుల మొర

అయ్యా,

మేము బీదకృషికులము. పొలములో పంటలువెట్టుకొని మొదలు అచిన్న మొలకలను తాకన్న బిడ్డలరీతిగ పోషించుచు న్నాము. మేము మాగృహములందు నీకపనికారముభోజనము లేక దివారాత్రములుకష్టపడుచు మాకనుముయారత పైరులకడనేకదుకొనుచుంటిమి. ఇప్పుడు మాపయిరులు పక్వమైనవి, కోతదినములలోనే కోతకోయుటకు సిద్ధముగా నున్నవి.

మాగ్రామములకు సుమారు 3 మైళ్లసమీపమున ఒక అనంతగిరిపర్వతముకలదు. అస్థలము చుట్టుప్రక్కల సర్కారువారు నికొరుకానివర్గయించి అడవిమృగములను పోషించుచున్నారు. అడవిమృగములనగా దుప్పులు, లేళ్లు, కుందేళ్లు ముఖ్యముగా అడవిపందులు రాత్రిసమయమందు మాపక్వమైనపంటలను ధ్వంసముచేయుచున్నవి. అట్టిమృగములను సంహరించుటకుకఠినబంధనలున్నవి. ఒకవేళ మేము తోచితోచక మాబాధలనివారణకొరకై అమృగములనుసంహరించితిమా పర్కారువారుమాబీదరైతులకు జుర్మానాసో లేక శిక్షసో విధింతురు. సంహరించకవిడిచితిమా మేము సంవత్సరమునుండి కష్టములుపొర్లుచునిమాని చేసిన ఆదాయములు అడవిమృగములవలన అపహరింపబడుచున్నవి. మాకుఉభయపక్షములందు కష్టమే. ముందుపోయిన నుయ్యి వెనుకపోయిన గొయ్యి అనినట్లున్నది. పగలంతయు నిద్రాహారములులేక ఒడలుడస్సి రాత్రులందు కాపలకుట తీసుకుందమంటె అడవి మృగము లవచ్చి మాపయిరులను అడవిగాచిన వెన్నెలరీతిగచేసి మముఘ అనవాతమాతంచేయుచున్నవి. కష్టపడియిన పంటలు పాడైన వని మేము దుఃఖసాగరములో మునిగియుండ పటేలుపట్వారీలు పన్నుకొరకు బాధించుచున్నారు. మాభార్య పిల్లలపయిప్రేమ్న కులందరూసంకష్టించి భూమిశిస్తు చెల్లించుచున్న యీరెండుసంవత్సరములనుంచి నాటిఅదాయము నలవకే పడిపోవలసి యుండున్నాము. ఇకముందుమేము బీదరైతులము యేమిచేయవలెనో తోచకుండున్నది.

ఇట్లు
రాంరెడ్డి, అంకయ్య, పాపయ్య, వగైరాలు

కేంద్రసంఘ ప్రచారము

౨౮-౮-౪౪న గోలకొండనుండి బయలుదేరి సాయంత్రము ౫ గంటలకు అర్కూరు చేరినాను.

అర్కూరు

౨౯-౮-౪౪న గ్రామములోకొంతమంది విద్యావంతులను కలసి ఇచటిపరిస్థితులనుగురించి విచారించగా "ఈగ్రామ పరిస్థితులుచాలావిపరీతముగానున్నయవి. ఎట్టివిధమయిన సహాయముగానిచేయజాలమ" నినందున గ్రామములో మరికొందరిని విచారించగా వారీసునుయిదేపాటపాడినారు.

వర్తకులస్థితి

వీరుయింతవరకు మ ఘ.న. నిజాం ప్రభువవారు వీరి స్వాతంత్ర్యమునుగురించి యెట్టిహక్కులను ప్రసాదించియున్నారో తెలుసుకొనక, ఆక్రమములకులోనగుటజూడ చాలవిచారకరముగానున్నయని భగవంతుడు, వీరికి ధైర్యసాహసములను వివేకబుద్ధియుప్రసాదించి సుక్రమపద్ధతిపయి నడుపుగాక యని ప్రార్థించుచున్నాడ.

పట్వారీల స్థితి

ఈగ్రామములో వీరిసంఖ్య చాలవిశేషముగానున్నది. కానివీరిలోచాలామంది మద్యపానదురాచారమునకు దాసులైయుండుటపనికిమాలినవారలయి తాము పొట్టకష్టపడి గడించినధనమెల్లపాడుచేయుచు గౌరవహీనులగుటచూడ చాలా సిగ్గుకరముగానున్నది ఈశ్వరుడు వీరినిదురాచారమునుండి మరల్చి ఎప్పుడుసద్బుద్ధిప్రసాదించునో తెలియదు.

పారిశుద్ధ్యత

యీగ్రామము రెండేబజారులు గలిగియున్నది. మోరీలు కట్టబడియున్నవి. కాని మోరీలుబాగుచేయుటకు, ఇంకాలో కల్ ఫండుకమిటీవారు నౌకరులనునియమించలేదో యేమో! లే

[illegible] లో ముదురుదుర్గంధము [illegible] వటకారణమేమి? ఎవరులో [illegible] ఇంకేమైన దుర్ఘటనిలింతేమో చెప్పజాలను

మొదట ఇచటియువకులు కొంతమంది స్వదేశీయుద్యమమునందుపాల్గొని నేసియు చేయజాలనిస్థితి వచ్చినారు. వీరిలో కృష్ణ వారిలో శక్తియుద్ధైర్యముకలవారు భాషాభిమానముకలవారు ప్రస్తుతముగ్రామమునతెలంగాణ యుచటాంధ్రోద్యమమునకు తోడ్పడెదమన్నవారు ఒక్కరును గాన్పించరేదు అందుచేతను కన్నరపల్లి, ఇబ్రాహింపట్నము మెటుపల్లి కోరుట్లమీదుగా జగ్త్యాలను రైలుకోరాలలో చేరదలచితిని.

ఇట్లు మం. వెంకటేశ్వరరావు
కేం. సం. ప్రచారకుడు

మశూచిక బాధ

దిక్కుతోచక భజనలుచేయుట

[స్వకీయ విలేఖరి]

భావసంత పృష్ఠ బః [౧౧] భోమవారము
నిజాంబాద జాగీరు:—

ఈగ్రామమునదాదాపు కార్తీకము (౧) మొదలుకొని ప్రస్తుతవర్తమానమాసము [అనగా]పుష్యమువరకు శుక్లపక్షసీతభానుపగిది. దినదినప్రవర్ధమానమై మశూచికబాధలు పురమంతయు నిరివిగావ్యాపించినవి. బాలబాలికలేగాక యుక్తవయస్కులుకూడ మశూచికమున్నకై గొందరచటచట మృత్యువాతబడుచున్నారు. ఇదిగాంచి పురవాసులెల్లరువెరపుజెంది దిక్కుతోచనివారలై పుట్టకుడని పిన్న పెద్దలెల్లరుగుమిగూడి అంబదేవాలయంబున సుమారు ౩ ఘం, మొదలుకొని [౧౧] ఘంటలవరకు భజనచేయుచు నృత్యగానములతో అంబాళిన కొలువుచున్నారు. స్త్రీబృందమువచ్చి తృప్తిపశారకప్పరనిరాజనంబులొసంగుచుందురు. ఇంతేగాక వారికేకిము రావించవిదాసంగి కట్టకడపటికి కొనిపెట్టంబను ఆవేశింపజేసి ఎల్లరికి మొచ్చరికజేసి అప్పుడు ఉపుదలగావింతురు.

ప్లేగువ్యాధి

(స్వ. వి.)

భువనగిరి ౨౩-౮-౪౪:—

ఈభువనగిరియందు ప్లేగువ్యాధి ఆరంభించుటచేవారలో జాలనుండి గ్రామమంతయుకాలిచేయబడెను. ఈమధ్యన ఏమియు కేసులుజరుగలేదు. గాన తిరిగిగ్రామంలోనికి ప్రజలుచేరుకొనుచున్నారు. ఈరెండుమూడు రోజులనుండి మబ్బులుబట్టి ముసురుపెట్టుటచే ఈవ్యాధి పెంపగునేమోయని భయపడుచున్నారు: నిన్నమొన్న రెండుమూడు కేసులుకూడ జరిగినవి ఈకారణముచే గ్రామంలోకివచ్చుటకు సిద్ధముగా నున్నవారు ఆగిపోయిరి. ఎండకొరకు చాటువేసికొనిన గుడిసెలగుటచే ఈరెండుమూడురోజులనుండి పడుచున్నవర్షములకు ఊరిబయలున నున్నప్రజలకష్టముల శోచ్యనీయముగానున్నది.

పోలీసు జమాదార్ హత్య

౨౧ యస్ఫందారు ౧౩౫౩

జిల్లా నల్గొండ నుండి ఒక సమాచారమిట్లు తెలియుచున్నది మౌ॥ జంగపల్లి తాలూకా మహబూబ నగర్ లో తే (౩) బహమన్ ౧౩౫౩ సా॥ రోజు సాయంత్రము ఒక రక్షకశాఖభటుడు రక్షకభటాధిపతిని (అనగా జమాదారును) కరుపులోకత్తితో పొడిచిచంపెనురక్షకభటుడు ప్రాగియుండెననియు. ఒకరోజు మద్యము కలిగించలేనందు సర్కారీపనిమీద పోయియుండినాడు ద్వారిలో ఉపనిగావించెననియు కల్లుత్రాగి కైపెక్కియున్న సమయమున నోకీయధిపతిని అంతమొందించినాడనియు చెప్పబడుచున్నది ఏను భయములకల హత్యకు కారణమేమనగా యింతకుముందు కొద్దిరోజులక్రిందట భటుడు తెగత్రాగి ఒక వ్యక్తినిబట్టి స్మృతితెలుసుకొనునట్లు కొట్టియుండెనట ఈ సమాచారము జమాదార్; భటాధికారికి తెలిసి తమఅనుచరుని మిక్కిలి కట్టిగాశిక్షించగలవని కొన్ని గంభీరమైనమాటలుచెప్పి కోపగించినాడట అందుకు గాను భటునకు కోపమువచ్చి కసితీర్చుటకై వేచియుండెను నాటి సమయమున తమఅధికారి పనిపట్టి తామే హత్యగావించు కొన ప్రయత్నించుచుండగా మాంత్రకులకొందరు పట్టుకొని విడిపించి థానాలో వేసిరి భటాధికారి ఆనాడు (రోజా) అనగా రంజాన్ దినములు కనకఉపవాసముండెనని తెలియుచున్నది.

స్థానిక వార్తలు

ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవము

హైదరాబాదు ౨౯ యిస్ఫందారు ౧౩౪౪ ఫ

ఉస్మానియా విశ్వవిద్యాలయ వార్షికోత్సవము, మరియు స్నాతకోత్సవము వచ్చే గురువారం ౨౯ ఫర్వర్దీ ౧౩౪౪ ఫ తేదీ ప్రకారం ౧౨ ఏప్రిలునాడు [illegible] నాలుగు ఘంటలకు ప్రసిద్ధ ఉద్యానవనములో జరుగగలదని తెలియుచున్నది.

మహారాజా బహదర్ గారి ఆజ్ఞ

౨౯ యిస్ఫందారు ౧౩౪౪.

హైదరాబాదు. మహారాజా సర్ కృష్ణప్రసాదు బహద్దరు సదరు ఆజం వారి ఆజ్ఞ [illegible]:—

[illegible] సరిహద్దు [illegible] భూములు గుత్తకు [illegible] ఏ విధమైన కట్టడములను గాని చేయకూడదని గస్తీ నిషాన్ (౩౧) [illegible] ఇచ్చియుండిరి. దీనికి గాను యిప్పుడు గస్తీ నిషాన్ (౫౭) [illegible] ఒకవరుసమీద [illegible] జారీచేయబడినది. [illegible] ప్రస్తావన వచ్చినందున నిషాన్ (౧౭) ౧౩౪౦ ఫస్లీ జారీచేయనైనది. దీనిలో యిండ్లు కట్టించకూడదనుటని వ్రాయుటకు బదులు యిండ్లు సేద్యము అని పొరపాటుపడినది కాబట్టి పొరపాటును సవరించుకొనగలందులకై మళ్లీ హుకుం జారీ చేయనైనది.

నిజాం రాష్ట్రములో అవిసె విస్తులు ఆవాల పైరు

౧౩౪౩-౪౪ ఫ. మొదటి నివేదిక

[౧౯౩౦-౩౪లో అంతమగు [illegible] సంవత్సరములలో నిజాంరాష్ట్రములో అవిసె విత్తులు నాటు చేసిన భూములు మొత్తము [illegible] ఆవాలకు [illegible] భూములలో [illegible] సంవత్సరములలో ౧౯౦౧౨. [illegible].]

ఇది మొదటి నివేదిక. ఇందులో అవిసె, ఆవాల పయిరులు వేయబడిన భూమి యొంతయో తెలుపబడును.

గత సంవత్సరములోను, యీ సంవత్సరములోను పయిరుల వేయబడిన భూమి [illegible] యీ క్రింద తెలుపబడుచున్నది:

	౧౯౩౪-౩౫	౧౯౩౩-౩౪
పయిరులు		
అవిసె	౨౯ ౨౯౦౩	౨ ౨౧౪౩౫
ఆవాలు	౩౦౦౩౭౦	౨ ౨౬౪౦౯

మొత్తము లో యీ రెండు పయిర్లకి దను ౩౦౦౩౪౦ యొకరములుండెదవ్వవని [illegible] గత సంవత్సరములో ౨ ౨౬౪౦౯ యొకరములు మాత్రమే [illegible] యని తెలియుచున్నది. ఈ హెచ్చు [illegible] పయిరులకు కాలము అనుకూలమైనందునచేతనే.

రైలువండీపడి కొంతమంది చనిపోవుట

౨౯ యిస్ఫందారు హైదరాబాదు:—

నిజామాబాద్ స్టేషన్ (౨) యొక్క పెద్దమార్గమున ఒక వ్యక్తి రైలుమండీ క్రిందపడెను. [illegible] చచ్చెను. [illegible] రైలుకచ్చేరికి [illegible] [illegible] కాలుకు [illegible] తెలియుచున్నది.

మహారాజా బహదర్ గారి దౌరా

౨౯ యిస్ఫందారు ౧౩౪౪.—

నిజామాబాద్ [illegible] మహారాజా సర్ కిషన్ ప్రసాద్ [illegible] సదర్ ఆజం [illegible] [illegible] తరువాత తిరిగి [illegible] తెలియుచున్నది. [illegible] స్టేషన్ వద్ద [illegible] స్వాగతమిచ్చియుండిరని తెలియుచున్నది.

గోలకొండ పత్రిక

శిథిలనామ సం|| మాఘ శు|| ౧

సోమవారము

విద్యావిధాన దృక్పథము

—(౦)—

ఇంతవరకు భావి విద్యా విధానమందు మాతృభాషకు స్థానమెట్టిదనువిషయము చర్చించితిమి ఇంతదూరముచర్చించినతర్వాతకూడ ఏయాంధ్రుడైనను మాతృభాషాద్వారవిద్య చెప్పించుటఅనవసరమని కానినష్టమని కానివాదింపసాహసింపడని నమ్ముచున్నాము. ఇకప్రకృతవిద్యావిధానమునుగురించి చర్చింతము.

ప్రకృతముండు విద్యాపద్ధతి లోపభూయిష్ఠమని బ్రిటిషిండియాయందేకాక మన రాష్ట్రమందున విద్యాధికులైనవారునిశ్చయించినారు. అటుకాదేని యిప్పటి మనవిద్యాపద్ధతిలో మార్పుచేయవలయునని తీవ్రమైన యాలోచనలు చేయనవసరమే లేకుండెను. మన విద్యావిధానములో మార్పుచేయుటకు కొన్నిముఖ్యకారణములు కలవు అవేవన.

౧. విద్యావంతులకు జీవనోపాధి దొరకుట లేదు

౨. విద్యాభివృద్ధి కావలసినరీతిగా అగుట లేదు

౩. విద్య చెప్పించవలసినపద్ధతిపై చెప్పించుట లేదు.

ఇవన్నియునిజమే, ఇన్నిటికి మూలకారణమొక్కటే, అదివిద్యయొక్కదృక్పథము. ప్రాచీనవిద్యకు ఆధునికవిద్యకుండుభేదమేమనగా, ప్రాచీనమందువిద్యను విద్యకై చదువుచుండిరి. విద్యయొక్కయథార్థముజ్ఞానము. “నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే” ... అనివిద ధాతువునకు మూడర్థములు. ఇన్నియర్థములందువిద్య ప్రాచీనమందు హిందువులచే గౌరవింపబడుచుండెను. కానియిప్పుడు విద్యకొకటేయర్థము. దానివలన యెంత రొట్టెదొరకును, దానిపై యెంతవెన్నపూసికొనవచ్చును. దానికి మార్కెట్టులో ఎంతవెలయున్నది అనియేవిచారణ. ఇంగ్లీషుచదివికొనిన ఏమేమినౌకరీలు దొరకును, ఉర్దూచదువుకొనిన హైదరాబాదులో నెట్టియుద్యోగములిత్తురు, అనియే ప్రతివిద్యార్థియు, వానితల్లిదండ్రులును మొదలువిచారించుకొనుచున్నారు. లేపటిదినము “ఇంగ్లీషులో చదివినవారికి ఇండియాలో నెచ్చటను సర్కారీనౌకరీలియ్యబడవు” అనిసూచింపబడిన ఆర్ట్సు సైన్సు కాలేజీలు ... స్కూళ్లు, కాలేజీలు అన్నియు ఖాళీ! మాస్టర్లు, ప్రొఫెసర్లు చేతులు పిసికికొనుచు ఈగలు తోలుకొనుచుందురు. “యెల్లుండినుండి హైదరాబాదు ... ఉర్దూ చదివినవారికి నౌకరీలేమాత్రమునియ్యబడవు” అని నొకఫర్మాను వెలువడిన అనుక్షణమే ఉస్మానియా యూనివర్సిటీలోనొక్కవిద్యార్థియు “మద్రసా”పెట్టివెదకినను నేమూలకానరాడు.

“చీనాభాష నేర్చినవారికే యుద్యోగము లియ్యబడును” అనియొకవింతప్రకటన ప్రభుత్వముచే వెలువడినచో ముఖ్యముగా మహమ్మదీయులు (పూర్వకాలము నుండి సామయాచారిక ప్రవర్తనములు గోరీకాలము నుండియేవచ్చినవి) లేపటినుండి ౧౫౦౦ చీనా ఓనమాలు(అవిప్పుడు చీనాపరిశోధకులచే ౭౫౦ వరకు తగ్గింపబడినవి) నేర్చిఉత్తరమునుండి దక్షిణమువరకువ్రాయను, భూతప్రేతల నుచ్చాటనమంత్రములో యనునట్టియుచ్చారణతో సహానేర్చికొని రెండుమూడేండ్లలో మంచిచీనాసారస్వతగ్రంథములు వ్రాయునంతటి సామర్థ్యమును సంపాదించుకొని సనదులుపొంది కచేరీలనుముట్టడించివేయుదురు.

ఇంతదూరము చెప్పబోయినదేమన నేటి విద్య వ్యాపారదృష్టితోడనే మనదేశమందు చూడబడుచున్నది. ఈవిషయమునే రెండుమూడేండ్లనాడు ఆచార్యప్రఫుల్లచంద్రరాయిగారు మద్రాసులోనుపన్యసించుచు ఒక బి. ఏ యొక్క బజారుధర (Market Value) ౨౦ రూపాయలవరకు మంగళించినదనియు, మద్రాసులో అగ్గువసాంబారు, రసముమూలమున ఇంకను చౌకఅయిపోయినదనియు సెలవిచ్చిరి. కేవలముసర్కారీనౌకరీలకే కాదీవ్యాపారపు రేటు(rate). వివాహపుదుకాలములందును (Marriage market) యింగ్లీషు విద్యయొక్క విలువచాలహెచ్చుగానున్నది. మెట్రికుపరీక్షయిచ్చినవానికి వేయిపదేనునూర్లకు తక్కువధరదొరకదు. ఇంటర్ వానికంతకన్న రెండింతలు. బి.ఏ. కింకను హెచ్చు. ఈ ప్రకారము వరదక్షిణలు లభించుచున్నవి.

ఇట్టిదృక్పథముండుటచేత నిజమైనవిద్య అబ్బుటలేదు. సర్కారీపట్టపరీక్షలకు చదువువిద్యార్థులు చిలుకలైనారను డాక్టర్ మెకన్జీగారియభిప్రాయము సత్యదూరముకాదు. ఏవిధముగానైన పరీక్షలో “ప్యాస్”అనుపించుకునదలచిన విద్యార్థి తనకేదిబోధకాదో దానినికంఠపాఠముచేయును ఆపరీక్షదాటినవెంటనే తాను నేర్చినదంతయు మరచిపోవును. షేక్స్పియర్, కార్లైల్, జాన్సన్, షెల్లీ మొదలగు ఆంగ్లపండితుల గ్రంథములలో తానుజదివిన ఒకపంక్తికూడ విద్యార్థికి తర్వాత జ్ఞాపకముండదు. పరీక్షకులు దిగ్భ్రమజెందునట్లుగా ఇంగ్లాండుచరిత్రలోని ౩౦ఏండ్లయుద్ధము (Thirty Years War] లోని యుద్ధములపేరులు వాటి తారీఖులు [నెలతోసహా] వాటివివరములు, నెపోలియనుతోటి యుద్ధవివరములు మున్నగుచారిత్రికాంశములను పూసగ్రుచ్చినట్లు ఒప్పజెప్పినవిద్యార్థిపరీక్షలకు కాలేజీలకు స్వస్తిజెప్పిన కొంతకాలమునకే తానుచదివినవాటిలో “వాటర్లూ” వంటి వొకటిరెండు విధిలేకజ్ఞాపకముంచుకొని మిగతవానిని తనమెదడునుండి ఖాలీచేసిలేరును.

ఇంతియుకాక నేటి విద్యావిధానము చాల వ్యయముతో కూడినట్టిది. స్కూలు జీతములు హెచ్చు. స్కూలుగ్రంథములు, లెక్కల పరికరములు, భూగోళపరికరములు, సైన్సుపరికరములు, కొనవలెను. నోటుబుక్కులు బండెడు ఖర్చుపెట్టును. పెన్సిళ్లు, ఫౌంటెన్ పెనాలకు కొదువలేదు. ఇట్టివ్యయములతోకూడిన చదువు బి.ఏ.పూర్తియగువరకు ప్రతివిద్యార్థికి పదునెనిమిదివేలు ఖర్చగును. అనగా విద్యాదశ పూర్తి యగువరకు ప్రతివిద్యార్థి తల్లిదండ్రులకు దారిద్ర్య దశ ప్రాప్తించును. భూములుండువారు అవి అమ్మియుందురు. ఇండ్లుండు ... అవి పోగొట్టుకొనియుందురు. ఇక బి.ఏ. పట్టభద్రుడైన కొడుకు పోయినదంతయు సంపాదించునని కొండంతయాశతో తల్లిదండ్రులు ఎదురుచక్కకు చూచినట్లు చూడవలసినదే. కావున నే మనగ్రాజుయేటు ఏపనికిని పనికిరాక సర్కారీ కచ్చేరీల ... దరఖాస్తులను ... లెక్కించుచు పోవుచుండును.

ప్రాచీనవిద్యావద్ధతి ... దృష్టిపరింపుడు గురువుగారిది ఆశమస్థానము ఇంచుమించు గ్రామమునకు దూరప్రదేశమం. విద్యార్థులకు చదువు ఉచితము. విద్యార్థులకు “మాధుకరము” (తిరిపవుతిండి)జీవనాధారము. గురుభక్తి శిష్యులకుండెను శిష్యులనుపుత్రులవలెచూచుటగురుధర్మమైయుండెను. గురుకులవాసము మంగలికత్తిపై సాముపంటిది (క్షురస్య ధారా నిశితం దురత్యయం ప్రథ స్తత్కవయో వదంతి)విద్యార్థి బాహ్య ... లందుపవిత్రుడుగానుండవలెను. విద్యా ... తాటాకులు, ఇసుకనేల, కట్టెపలుక, ... గురువే గ్రంథాలయము, గురువే నడుచునట్టి జ్ఞాన సర్వస్వము (walking encyclopaedia.

అట్టివిద్యాపీఠములందు తయారైనవారుకనకనే వ్యాసుడొకడే అష్టాదశపురాణముల వ్రాసెను. శంకరాచార్యులు శతాధికగ్రంథముల వ్రాసిరి. ఆర్యభటుడు లక్షలవిలువ చేయు టెలెస్కోపులు లేకనే బొంగులొట్టలద్వార చూచియే నక్షత్రశాస్త్రము వ్రాసెను. ఈనాడు సైన్సుద్వారా కనిపెట్టిన సిద్ధాంతము క్రీ.శ. అయిదవ శతాబ్దము నాడే అతడుకనుగొనెను. ఆనాడు భాస్కరాచార్యులు వ్రాసిన లీలావతి గణితములోని గణితశాస్త్రసిద్ధాంతములీనాడు పాశ్చాత్య పండితులు మేముకూడ కనిపెట్టుచున్నామని చెప్పుచున్నారు. ౨౦౦౦ఏండ్లనాడు కావించిన ఎల్లోరా, అజంతా వంటిశిల్పముల నీనాడు పాశ్చాత్యులు నోరుతెరచికొని చూచిపోవుచున్నారు. చరక సుశ్రుతను లందలి వైద్యరహస్యములీనాడు జర్మనుపండితులు అన్నియు స్వల్పవ్యయము కలవి, తప్పక బాగుచేయునవి, శీఘ్రముగా నారోగ్యము కలిగించునవి, ఇట్టిచికిత్సలు హిందువులెట్లు కనిపెట్టిరొకదా యని యాశ్చర్యపడుచున్నారు. ఇట్టి చండప్రచండులను, మహాత్ములను, మహర్షులను, మేధాసంపన్నులను ఈ ౧౦౦౦ సంవత్సరములనుండి పుట్టింపక భారతమాత ఏల గొడ్డుపోయినది.

కారణము విద్యావిధానములోని నూతన దృక్పథమే (New angle of vision). ఏనాడు విద్యకు మనదేశములో ఉప్పుమిరపకాయకు వెలధరయేర్పాటుచేయ మొదలుపెట్టిరో ఆనాడే సరస్వతీస్రవంతి జాడలుకూడ గుర్తింప రానట్టుగా నెండిపోయెను. పండితరాయలైన జగన్నాథపండితునివంటివాడు ఇట్లు వ్రాకుచ్చెను.

> “ఢిల్లీశ్వరో వా జగదీశ్వరో వా మనోరథం
> పూరయితుం సమర్థః అన్యైర్నృపాలైః ప
> రిదీయమానో శాకాయ వా స్యాల్లవ
> ణాయ వా స్యాత్!”

ఏమయ్యా నీవంటిపండితుడు ఇంటకూర్చున్న నేమిఫలము అనగా, పండితరాయలవారిట్లనిరట. “నాయిష్టములను పూర్తిచేయువాడు మొగలాయిచక్రవర్తియైన కావలెను లేక జగత్పతియైన కావలెను. తక్కినచిల్లరరాజులు నాకిచ్చినదేమిత్తురు? వారిచ్చినదినాకు కూరగాయలకు అగునా ఉప్పునకు అగునా?”

కావున మనకిప్పుడు కావలసినది ... విద్యనా? లేక నిజమైనవిద్యనా! ఆధునిక పరిస్థితులలో ప్రతివాడును ఆర్థికముగా స్వతంత్రుడై జీవించుట ప్రధానము. కాని కేవలము విద్యామూలమున ప్రతివాడు ... సంపాదించుట సాధ్యముకానిపని అందుచేత విద్యయొక్క ఆధునిక

[illegible] అదెట్లు [illegible]

గోలకొండ కవులసంచిక

గోలకొండ కవులసంచిక ప్రకటితమైనదని తెలుపుటకు మిగులసంతోషించుచున్నాము. ఇది మేమనుకొనినదానికంటె పెద్దదయ్యు, అన్నివిధముల సమగ్రముయు, చరిత్రాభిమానులకును, సాహిత్యసంపన్నులకును, మిక్కిలియుపయోగకముగా నుండునట్లు సిద్ధముచేయబడినది.

౪౫౦ పుటలుగల ఉద్గ్రంథము. ఇందు కవితాభాగము ౩౫౦ పుటలుగలదు. సుమారు ౧౦౦ పుటలలో కవుల అకారాదిపట్టికకును, కవులను గూర్చినసంగ్రహ వివరణమునకును వినియోగింపబడినవి. ౩౫౪ కవుల రచనములు ముద్రితములయినవి. కవితాభాగమునందు ౧౪౧౮ పద్యములు గలవు. కవితాభాగము స్తోత్రములు, మహాపురుషప్రశంస, శృంగారము, హితోపదేశము, సంచికాప్రశంస, వివిధవర్ణనలు, కథాలహరి, ప్రబోధము, నిజాంరాష్ట్రప్రశంస, కవిత్వతత్త్వము, సంకీర్ణము అను శీర్షికలతో ౧౧ శాఖలుగా విభజింపబడినది. సంచిక కలంకారముగా ౩౨ పటములు చేర్చబడినవి.

ఆధునికకవుల రచనలతో తృప్తినొందక పూర్వకవులనుగూర్చినవృత్తాంతము ప్రత్యేకముగా సిద్ధముచేయించి యిందు చేర్చబడినది. నిజాంరాష్ట్రమునందు తమకవితావిలాసముచే ఆంధ్రభారతి నుపాసించిన ౧౮౩ గురు కవులనామములు, వారిగ్రంథములపట్టిక, వారినిగూర్చినసంగ్రహవివరణము ఇయ్యబడినవి. దీనికి శ్రీశేషాద్రిరమణ కవులు చక్కనిపీఠికను వ్రాసియున్నారు. ఈభాగమంతయు ౨౮ పుటలు ఆక్రమించినది. నిజాంరాష్ట్రము క్రీస్తుశకము పదవశతాబ్దము నుండి భారతదేవి విహారమునకు నిలయముగా నున్నట్లు ఈభాగము స్పష్టముగా నిరూపించుచున్నది.

దీనికి ౧౨ పుటలు పరిమితిగల చక్కని ప్రస్తావనగలదు. ఇందు కవిత్వవిషయమునుగూర్చియు, చరిత్రవిషయములనుగూర్చియు మిగులన మ్రతతో చర్చింపబడినది. సంచికలోని కవితాభాగమునుగూర్చి వేర్వేరుదృక్కులతో విమర్శన గావింపబడినది.

ఇది గ్రంథమునుగూర్చిన సంగ్రహ వర్తనము.

గోలకొండపత్రికవంటి పత్రిక ఇట్టిగ్రంథ ప్రకటనభారమును వహింపబూనుట గొప్పసాహసమే. నిజాంరాష్ట్రమునెడను, ఇచ్చటి యాంధ్రులయెడను భారతసేవ యెడలను మాకుగల అత్యభిమానమే ఇట్టిసాహసమునకు బురికొల్పినది. ఏతదుద్యమమునకు సాహిత్య విశారదత్వము లక్ష్మీప్రసన్నము అత్యంతావసరమనుట మేమెరుగకపోలేదు. అయినను సత్కార్యములను ప్రారంభించుటయే మనపనిగాని సంపూర్తిచేయుభారము సర్వేశ్వరునిదేయను నమ్మకముగలవారమగుటచే ధైర్యముతో కార్యక్రమమునకు గడంగితిమి. మావిశ్వాసము వమ్ముకాలేదు. ఉభయవిధములను అత్యంతతృప్తికరముగ సహాయము లభించినదని తెలుపుటకుమిగులసంతసించుచున్నాము.

విద్వాంసులును, బహుళగ్రంథకర్తలును, కవులును అగు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి బి ఏ, బి ఎల్ గారు మాప్రార్థన నాలకించి ఎత్తంచిక[illegible] సంపాదకీయభారమును గౌరవ దయతో నంగీకరించిరి. ఏతత్కార్యభారమును శ్రీ ప్రతాపరెడ్డిగారు అత్యంత శ్రద్ధా భక్తులతో డను, ప్రశంసనీయమగు ప్రతిభతోడను నిర్వహించియున్నారు వారితోడ్పాటు లేకుండినయెడల ఈ యుద్యమము ఇంతసమగ్రముగను, ఇంతజయప్రదముగను పరిపూర్తి గావింపబడి యుండదనుటలో ఎంతమాత్రమును అతిశయోక్తి లేదు. శ్రీ ప్రతాపరెడ్డిగారికి మాకృతజ్ఞతాపూర్వక వందనములు సమర్పించుకొనుచున్నాము.

ఏతత్సంచికా ప్రకటనోద్యమమును ఆలకించి ఆంధ్రభాషాపోషకులును, సుగుణగణవిరాజితులును, సత్కార్యాచరణకుతూహలులును, అమరచింతసంస్థానప్రభ్విణియును అగు శ్రీ శ్రీ శ్రీ సర్వై రాణి భాగ్యలక్ష్మమ్మ బహదరువారు అత్యంత అనుగ్రహపూర్వకముగా శ్రీవారిసురానాకుతెగినట్లు విరాళము దయచేసి మాయుద్యమమునకు ఉత్తేజముకలిగించిరి. శ్రీరాణిబహదరువారి భాషాభిమానము అత్యంతప్రశంసనీయము. అనుకరణీయము. శ్రీరాణిబహదరు వారికిమాధన్యవాదములను సమర్పించుకొనుచున్నాము. శ్రీవారి యశస్సౌరభము నిఖిలాంధ్రప్రపంచమునందు చిరస్థాయిగా ప్రసరించుగాక యని యీగోలకొండఆంధ్రకవివరేణ్యకవితావిలాసపుష్పము శ్రీవారి కంకితమీయబడినది. సంచికయందు అమరచింతసంస్థానచరిత్రయు వర్ణింపబడినది.

ఈఘనోద్యమమును నిర్వహించుటయందు పండితులనేకులు సహాయము చేసియున్నారు. వారికిని ఇంక నితరులకును సంచికాసంపాదకులగు శ్రీప్రతాపరెడ్డిగారు తమప్రస్తావనయందు వందనములుసమర్పించియున్నారు. మేమును మాకృతజ్ఞతను దెలుపుకొనుచున్నాము.

కవితలనుబంపి మాయుద్యమమునకు తోడ్పడినకవులను మేమభినందించుచున్నాము.

ఈకవులసంచికాప్రకటనమున ఈనిజాంరాష్ట్రమున ఆంధ్రభాషాభిమానులు, సంస్కృతాంధ్రభాషలయందసమానపాండిత్యశోభితులును, కవితావిలాససంపద్విరాజితులును సెక్కురుగలరని సంశయాత్ములగువారికి విస్పష్టముగ నిది తెలుపగలదు; భావిచరిత్రకారుల కీగ్రంథము మిక్కిలి గ తోడ్పడగలదని మేము విశ్వసించుచున్నాము.

ప్రభుసాయకులపై పడీభారము తగ్గించుట

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి ఫర్మాను

౨౮ ఇస్ఫందార్ ౧౩౪౪ ఫ. [illegible] సర్కారుమాలీలో [illegible] కర్షకులనుగూర్చి మ. ఘ. వ. ప్రభువుగారు అనుగ్రహించినఫర్మాను గలదు. ఈ ఫర్మాను ౨౫ యిస్ఫందారు ౧౩౪౪ వ తారీఖు నాడు జారీయైనది. ఇదివరకు ౧౫ యిస్ఫందారు ౧౩౪౪ ఫ. తారీఖు నాడు జారీచేయబడిన ప్రకటనలో [illegible] ౧౩౪౪ ఫ. తారీఖు [illegible] [illegible] బంధకలు [illegible] [illegible] బంధకలు [illegible] వడ్డీ తీసుకొనకుండు ట్లు చేయు యేర్పాటులు.

కల్లుదుకాణముల పికెటింగు గూర్ఖము

అబ్కారీ శాఖవారి వివరణ

హైదరాబాదు ౨౯ యిస్ఫందార్ ౧౩౪౪ అబ్కారీ మహాకచేరినుండి యిట్లు తెలియుచున్నది:-

కొంతమందికుంటబాలు కొన్నిబజారులలో జాఫర్ గంజ్-యిమాంగంజ్-చాదర్ఘాటు-మిరసహార్ నగరు యీ స్థలములలోకల్లు కంపౌండ్లదగ్గరచేరి త్రాగవచ్చువారిని వారిస్తున్నారు. కల్లుదుకాణాలవలెనని ధరగొడులు తగ్గించవలెనని మొత్తరులయీప్రయత్నము సల్పుచున్నట్లు తెలియుచున్నది. ఇంతకుముందు పికెటింగుమతసంబాధమని కొంతమందియూహించుచుండిరి. యిప్పుడునిజము బైటపడినది అని అబ్కారీశాఖవారు తెలుపుచున్నారు.

కోళ్లతోట పనులశాఖ

కార్యాలయము చోటుమార్పుట

౨౯ యిస్ఫందారు ౧౩౪౪
హైదరాబాద్ కోళ్లతోటపనులశాఖ కార్యాలయము యొక్క దఫ్తరము పురోద్యానవనమునుండి నాంపల్లి స్టేషనులో వ్యవసాయశాఖ కార్యాలయమునకు మారినదని తెలిసినది. జమాలీము [illegible] కలిశెవారు కొని ప్రొద్దున పదింటినుంచి సాయంత్రము నాల్గుగంటలవరకు కలువవచ్చునని తెలిపినారు.

పోలీసు యిన్స్పెక్టరు పరీక్షలు

౨౯ యిస్ఫందారు ౧౩౪౪
హైదరాబాదు రక్షకశాఖవారి ఇన్స్పెక్టరు ట్రైనింగు పరీక్షలు ౨౫ యిస్ఫందారు ౧౩౪౪ ఫ. నుంచి ఆరంభింపబడినవి. దీనియందు తేజాముకు ప్రిన్సిపల్ గా [illegible] [illegible] [illegible]. తే. ౨ యిస్ఫందారువరకు నుండగలవు.

దగాపడవద్దు

అమీరుపేట తాలూకా యల్లారెడ్డిగూడెం పట్వారిగిరి [illegible] [illegible] ప్రాయబడినప్రకారము జరుగుచున్నట్లు తెలియుచున్నది.

విశ్వనాథరావు పట్వారిగారితమ్ముడు రామచంద్రరావుగారు పట్వారిగిరి [illegible] అన్యాక్రాంతము [illegible], ఈగ్రామపు పట్వారి గిరికి సంబంధించినది. [illegible] [illegible] [illegible] ఎవరును [illegible] [illegible] [illegible] దానికి [illegible].

[illegible]
[illegible] భూమి
[illegible]
[illegible] భూమి
[illegible]

మోతెమదు కమిటి
శివరాజబహద్దరు [illegible]

మరల చెన్నబస్వేశర్ జీగారిచర్య

వైదికాదర్శ మొకటిస ఒకలో యిట్లున్నా ననది — దానిసారాంశము —

మౌలానా సిద్దీఖ్ దీన్దార్ చెన్న బస్వేశ్వరయగారు యిదివరలో వ్రాసినగ్రంథము సర్వరెటలం అనునది ప్రభుత్వముచే నామకార్థముగా నిషేధింపబడినను ఇప్పుడుమరల అమ్మబడుచున్నది. వీరిప్పుడు మరొకగ్రంథము రూహెఇస్లాం అనునది వ్రాసినారు. అందులో మతముల దూషణకలదు; ఎట్లనగొన్ని యుదాహరణములఁ జూడుడు.

„ఇస్లాములో మతపరివర్తనము చేయువారిని చంపవలెనని మేము చూపించినాము.”

„కైజరుకంటె రాజులయెదుట ముసల్మానులుపోయి ఇస్లాముమతము స్వీకరింపులేదా గులాంకి మ్మమిాభార్యపిల్లలు మావాలా చేయుము అని చెప్పెడివారు”

క్రిస్తవులనుగురించి యిట్లువ్రాసినాడు

„అన్యాయముగా క్రిస్తవులు మతపరివర్తనము మొదలుపెట్టినారు.

“పిల్లలబల్లలో మతముమార్చుట. స్త్రీల మూలమున ద్రవ్యమూలమున తమలోనికిజనుల లాగుకొనుట ఇట్టిచర్యలపై ధిక్కారము.

„మూరహిందువులు మసీదుచుట్టు చల్లించువారు పరిశుద్ధులో తమపోవునందురు.”

ఇట్టివియెన్నియో కలవు. ఇట్టిగ్రంథము వలన దేశములో కల్లోలములు జరుగును. దీనివెంటనే నిషేధింతురని ప్రభుత్వమువారిని కోరుచున్నాము.

మద్రాసుశాసనసభలో మాల్గుజారీమంత్రి క్షమాపణ కోరుట

దక్షిణకెనడాలో భూమిశిస్తుసెటిల్మెంటు రద్దుచేయవలెనని జనవరి ౨౧ సోమవారము నాడుమద్రాసుశాసనసభవారు ఒకతీర్మానము చేసియుండిరి. శాసనసభవారు సమావేశమైనపుడు దక్షిణకెనడా ప్రతినిధియగు ఎ. బి. శెట్టిగారు సదరుతీర్మానమునుపై ప్రభుత్వము వారు యేమిచేయదలచిరని అడిగిరి. మూల్గుజారి మంత్రి పి. ఏ. సోమయాజులుగారు ... చేయదలచుకొనలేదనిరి. వానిమీద ప్రశ్నోత్తరపరంపరలో యస్. సుబ్రహ్మణ్యశెట్టి అనుసభ్యుడు యిటువంటి విషయమునగూర్చి యీశాసనసభవారు చేసినతీర్మానమునకు ప్రభుత్వమువారిచ్చువిలువయెట్టిదని అడిగెను. అదంతయువోట్లుపై ఆధారపడియుండునని మంత్రివర్యుడు జవాబిచ్చెను. మరియొకసభ్యుడు అట్టితీర్మానమును ... పారవేసెదరా అనిఅడిగెను. పొరపాటుగా అంగీకరించి మంత్రివర్యుడు జవాబిచ్చెను.

దీనిపయి శాసనసభ్యులకుకోపమువచ్చి అడ్జర్న్ మెంట్ తీర్మానమును ప్రతిపాదింపదలచి తెలియజేసిరి. అడ్జర్న్ మెంటు తీర్మానము ప్రతిపాదింపబడి నెగ్గినచో అది ప్రభుత్వమునకు అవమానకరమని అర్థము: కొంటటి సాధారణముగా ప్రభుత్వసభ్యులు అట్టితీర్మానములను రానందునట్లు చూచుకొందురు. మంత్రివర్యుడు సోమయాజులు మధ్యాహ్నము మరియొకవిషయము పైచర్చజరుగుచున్న సమయములో లేచినిలుచుండి అవాడు ఉదయముతాము యిచ్చినజవాబు శాసనసభ్యులకు అగ్రహము కల్గించినందుకు చింతిల్లుచున్నామని దీర్ఘోపన్యాసము చేసి, తనకు శాసనసభవారి తీర్మానములపట్ల గౌరవము లేదని సభ్యులకు ఆగ్రహము కలిగించుటకు కోరలేదనిరి. „అయినను యీగౌరవనీయమైనసభలో నేను చెప్పిన మాటల వల్ల ఆగ్రహము కలిగినందుకు సభవారికి మాఫునగోరుచున్నాను” అనిరి.

అంతట ఆ సభ్యులు అడ్జర్న్ మెంటు తీర్మానమును ప్రతిపాదించకయే వదలిపెట్టిరి.

చిరకాలమునుండి బాధించుచున్న మూత్ర వ్యాధులకు (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము



కృత్రిమములు చూచి మోసపోకుడు. „కోడి” మార్కు గమనింపుడు.

గొనోకిల్లర్ (రిజిష్టర్డు)

ఈ యౌషధము గీషుమందును దేశీయ ఔషధమును అమ్ముకొనినను గుణము కలుగని యెడలను, యింజక్షనులవలనను, వాక్సీనులవలనను గూడ లాభము లేకపోయిన యెడలను కడపటి ప్రయత్నముగా మా గనోకిల్లరును గూడ ప్రయోగించి చూడుడు. ... మిక్కిలి కష్టసంకటమైనను మరెట్టి మూత్రవ్యాధులనైనను స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు తప్పకకుదుర్చును. మూత్రము ధారాళముగా వెడలును. మూత్రము పోవునప్పుడు కలుగుమంట, తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు ... సెగవ్యాధి(గనోరియా) వలన మూత్రము బొట్టుగాపడుట మేహరోగమువలన మూత్రద్వారమునుండి చీము పోవుట, మూత్రద్వారము యొక్క వాపు, మూత్రద్వారముయొక్క చుట్టువుండు పొరయొక్క వాపు, మూత్రకోశముయొక్క వాపు, మూత్రతిత్తియొక్క వాపు, వరములజబ్బు, మున్నగువ్యాధు లన్నియును స్త్రీలకును పురుషులకును గూడ గనోకిల్లరు వలన కుదురును. వీర్యము (సెగను) పోవుట, మూత్రవ్యాధులు మున్నగునవిగూడ దీనివలన కుదురును. ౫౦ మాత్రలుగల సీసా ఖరీదు రు. ౩-౦-౦ వి. పి. చార్జిప్రత్యేకము.

అడ్రసు:— డాక్టరు డి. యన్- జస్సాని గిర్ గాను వెనుక రోడ్డు, బొంబాయి

Agent.—D. J. PAREKH & Co, Station Road, Secunderabad



పాలిసీలు హాలీనామెములో నివ్వబడును

'స్టార్' పాలిసీలు రద్దుకానేరవు. పట్టాలు హాలీలో జారీచేయబడును. అపాయకాల విస్తరణ, ఆకస్మికప్రమాద మరణము వలన రెండింతలలాభము, శాశ్వత అశక్తతలాభములు, సరళమైన సరెండరువిలువలు, గ్యారంటీ చేయబడిన బోనసులు యింకను యెన్నియో లాభములు గలవు. వివరములకు వ్రాయుడు.

స్టార్ ఆఫ్ యిండియా ఐ. జి. అస్యూరెన్సు

కంపెనీలిమిటెడ్ (మదరాసు)

బ్రాంచి:— హనుమకొండ (దక్కను)

ఏ. యస్. శాస్త్రి,
నిజాంరాష్ట్రమునకు
డివిజనల్ ఆర్గనైజర్
c/o గోలకొండ పత్రిక

—చదువుకొన్న ఏజంట్లు కావలెను.—



సంతోషమైనవార్త! ✓ గమనింపదగినది!!

సోదరీమణులారా! ప్రతివర్ణస్త్రీలును తమతమ యిష్టానుసారమైన వస్త్రములు చాలచౌకయైనధరలో పొందు అనుకూలము ఏర్పరుపబడినది.

సోదరులారా! మీస్త్రీలు ఎటువంటివాటిని అతిసంతృప్తితో అంగీకరించెదరో ఎటువంటివాటిని వారికిచ్చిన వారిప్రేమ సంపాదించగలరో అట్టిగుడ్డలు మావద్దకలవు.

మీరు ఇదివరకు చూచియుండని నవీనపురకములలో నేత్రానందముకలిగించు విచిత్ర పనితనములుగల సాటీన్, గార్జెట్, చిఫాన్, మొరాకో, క్రేపిడిషీన్, వాయిల్ గుడ్డలు, అహమదాబాద్, సూరత్, కాశ్మీర్ మొదలగు ప్రసిద్ధిగాంచినచోట్లలో చేయబడిన పట్టు మరియు నూలుచీరెలు, జరీకోరులు, తువ్వాలలు, మస్తీవరలు, దుప్పట్లు, బంగారుపూత మెరుగుగాజులు మొదలగునవి విరివిగా తెప్పించబడియున్నవి.

లేడీసు యెంపోరియం

మొజ్జంజాహి మార్కెట్టుకు ఎదుట

... బేమున్సీసీటు, ... హైదరాబాదు

పారిశ్రామిక, సాంకేతిక విద్య

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారి అనధికార కమిటీ శిఫారసులు

[illegible]

విశ్వవిద్యాలయముల ఖర్చు తగ్గించరాదు

[illegible]

యంత్రములవల్ల పాపము

గాంధిమహాత్ముడు

[illegible]

పాటియాలా మహారాజుకు లండను పిలుపు

[illegible]

శ్రీరామకృష్ణ దేవాలయ నిర్మాణము

అమెరికా దేశీయుల విరాళములు

[illegible]

ప్రాగ్దేశ స్త్రీల అబలాత్వమునకు కారణము

[illegible] ఉపన్యాసము

[illegible]

శ్రీ వేణుగోపాలకృష్ణ పుస్తక భాండాగారము

వేంసూరు

స్థాపితము [illegible]

[illegible]

[illegible] భాండాగార [illegible] గోలకొండ [illegible]

ఇట్లు,
భాండాగారి.

ప్రకటన

దక్షిణ హైదరాబాదు [illegible] Rattan Furniture and basket making [illegible]

[illegible] 15వ ఫరవరి 44 [illegible]

సూపరింటెండెంటు
[illegible]
[illegible] హైదరాబాదు [illegible]

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-3-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీడికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమీనారు	0-1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్హాను జయంతి	0-2-0
కాళ్ళు విరుగాలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు	2-0-0

వలయువారు:—
గోలకొండపత్రికాలయము ట్రూపుబజారు
హైదరాబాదు (దక్కన్)

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీ వ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు: ... «మేనేజరు గోలకొండపత్రిక» హైదాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45 | Reg. No. M. 2185

23

STAMP

Sagalal & Co.,
Navalkar Building
Lohar Chawl
Bombay 2

Printed and published by [illegible] Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad [illegible]